**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 11.08.2024** **సమయం 13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయి ట్రయల్ రన్ ను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఈ రోజు ప్రారంభించారు.
2. ఈ నెల 15 వ తేదీ వరకు తిరంగ యాత్రలో యువత ఉత్సాహంగా పాల్గొని భారత స్వాతంత్రోద్యమ చరిత్రను చాటి చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.
3. అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో అనేక సంస్థల, కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలు జరుపుతున్నారు.
4. తెలంగాణ నుంచి సంస్థలు ఇతర రాష్ట్రాలకు తరలిపోకుండా ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేయాలని బిఆర్ఎస్ నాయకుడు తారక రామారావు డిమాండ్ చేశారు.

**భద్రాచలం ప్రాజెక్టు**

భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు పూర్తి స్థాయి ట్రయిల్ రన్ ఈ రోజు ప్రారంభమైంది. అశ్వారావు పేట నియోజకవర్గంలోని ములకలపల్లి మండలం పూసుగూడెం, కమలాపురంలలో ప్రాజెక్టు రెండవ, మూడవ పంపు హౌస్ మోటార్ల ట్రయిల్ రన్లను నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఈ రోజు ప్రారంభాంచారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 15 వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవం రోజున సీతారామ ప్రాజెక్టును ప్రారంభిస్తారు. మా విలేకరి హరి అందిస్తున్న మరిన్ని వివరాలు.

**సౌండ్ బైట్**

(పిటిసి, భద్రాచలం)

**కిషన్ రెడ్డి**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇంటింటా జాతీయ జెండాలను ఎగురవేసే హర్ ఘర్ తిరంగ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా దేశ భక్తి స్ఫూర్తితో జరుగుతోంది. హైదరాబాద్ లోని రాంనగర్ చౌరస్తాలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఈ రోజు తిరంగ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ , ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ పండుగ ప్రారంభమైందని , 15 వ తేదీ వరకు జరిగే తిరంగ ర్యాలీలో ప్రజలంతా ముఖ్యంగా యువత ఉత్సాహంగా పాల్గొని భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రను చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఇళ్లపై ఒక్కొక్కరు

జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. భారతీయ జనతా యువ మోర్చా ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రను నిర్వహిస్తున్నట్టు కిషన్ రెడ్డి తెలిపారు.

(డిడి)

**తిరంగా- హన్మకొండ**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ గత రెండు సంవత్సరాలుగా అమలు చేస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రజలలో దేశభక్తి స్ఫూర్తి పెరుగుతోందని ప్రధానమంత్రి బాల పురస్కార్ అవార్డు గ్రహీత పెండ్యాల లక్ష్మి ప్రియ అన్నారు. మా హన్మకొండ విలేకరి సౌమ్యతో మాట్లాడుతూ , ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తుండడంతో స్వాతంత్రం కోసం మహనీయులు చేసిన త్యాగాలు ప్రతి ఒక్కరికి గుర్తుకొస్తున్నాయని లక్ష్మీ ప్రియ అన్నారు.

Byte

**సిఎం – అమెరికా**

అమెరికాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్షంతో అనేక సంస్థల , కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి వరుస సమావేశాలు జరుపుతున్నారు. కాలిఫోర్నియాలో మోనార్క్ ట్రాక్టర్స్ సంస్థ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమావేశం జరిపిన సందర్భంగా

హైదరాబాద్ లో తమ పరిశోధన , అభివృద్ధి సంస్థను విస్తరించేందుకు మోనార్క్ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. స్మార్ట్ ఎలక్ట్రిక్ ట్రాక్టర్ల తయారీపై హైదరాబాద్ నుంచే పరిశోధన ప్రారంభిస్తామని సంస్థ సిఇఒ పి. ప్రవీణ్ తెలిపారు.

(డెస్క్)

**కె టి ఆర్**

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు తారక రామారావు ఆరోపించారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయంతో రెవెన్యూ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, అప్పుల ఊబిలో కూరుకుపోయిందని , క్యాన్సర్ వ్యాధిగ్రస్తులతో సమానం అని అంటూ హాస్యాస్పద ప్రకటనలు చేయడం ముఖ్యమంత్రికి తగదని ఆయన తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. తమ పార్టీతో ఉన్న రాజకీయ విభేదాల వల్ల తెలంగాణకు నష్టం జరగకూడదని తారక రామారావు అన్నారు. బి ఆర్ ఎస్ హయాంలో పెట్టుబడిదారులకు ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం గౌరవిస్తుందని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ వైఖరేంటో అర్థంకాక చాలా సంస్థలు రాష్ట్రాన్ని వీడుతున్నాయని ఆయన అన్నారు. కేన్స్ టెక్నాలజీ సంస్థ తెలంగాణ నుంచి గుజరాత్కు వెళ్లిపోయిందని, కార్నింగ్ సంస్థ తమ ప్లాంట్ను చెన్నైకి తరలించిందని ఇప్పుడు అమరరాజా కూడా రాష్ట్రం నుంచి వెళ్లిపోతానని చెబుతోందని , తెలంగాణ బ్రాండ్కు ఇది తీవ్ర నష్టం చేస్తుందని కె టి ఆర్ హెచ్చరించారు.

**బండి సంజయ్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ రోజు కరీంనగర్ జిల్లాలో పలు అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. ఈ ఉదయం రేకుర్తిలో ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

(పిటిసి)

**వసతి గృహాలు- జగిత్యాల**

జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పలువురు విద్యార్థులు మృతి చెందిన నేపధ్యం లో విద్యార్థులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించేలా అన్ని చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి తెలిపారు . పాఠశాలల ఆవరణలో శిథిల మైన భవనాలను , షెడ్లను తొలగించాలని ఆయన ఆదేశించారు. పురాతన షెడ్లు వినియోగంలో లేకపోవడంతో అపరిశుభ్రంగా మారి విషపురుగులు తిరుగుతున్నాయన్న ఆరోపణలు రావడంతో పెద్దాపూర్ గురుకుల పాఠశాలతో పాటు జగిత్యాల గ్రామీణ మండలంలోని అన్ని వసతిగృహాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

**(PTC)**

**సైబర్ నేరాలు- సిరిసిల్ల**

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ సూపరిటెండెంట్ అఖిల్ మహాజన్ కోరారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 నెంబర్ ను గాని , దగ్గరిలోని పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని ఆయన సూచించారు.. ఈ వారంలో జిల్లాలో నమోదైన సైబర్ మోసాల లో జిల్లా వ్యాప్తంగా నలుగురు వ్యక్తులు కోటీ 95 లక్షల రూపాయల మేర నష్టపోయినట్లు ఎస్ పి తెలిపారు.

**(PTC)**

**జగిత్యాల- అరెస్టు**

జగిత్యాల - నిజామాబాద్ జిల్లాలలో ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడ్డ నిందితుడిని మెట్పల్లి లో అరెస్టు చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు నిజామాబాద్ జిల్లా ఎరుగట్ల మండలం గుమ్మిరియాలకు చెందిన నిందితుడు లక్ష్మణ్ జగిత్యాల - నిజామాబాద్ జిల్లాలలో 20 ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుని నుండి 20 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

**(PTC)**

**సురేఖ - ఎం జి ఎం**

వరంగల్ లోని మహాత్మా గాంధీ ఆసుపత్రి ఆవరణలో పసికందుపై వీధి కుక్కల దాడి ఘటన తీవ్రంగా కలచి వేసిందని మంత్రి కొండ సురేఖ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అప్రమత్తంగా ఉంటూ , ఇలాంటి సంఘటనలు జరగకుండా నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులు , బహిరంగ ప్రదేశాలలో వీధి కుక్కలు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ యంత్రాంగాన్ని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు.

**(PTC)**

**జి.హెచ్.ఎం.సి**

హైదరాబాద్ నగరంలో విపరీతంగా పెరిగిన వీధి కుక్కల దాడులు అరికట్టేందుకు 11 లక్ష్యాలతో జి.హెచ్.ఎం.సి ప్రణాళికను రూపొందించింది. అవగాహన కార్యక్రమాలు , శిశువులకు రక్షణ , పెంపుడు జంతువుల వివరాల నమోదు , కుక్కలను పట్టుకోవడానికి 24 గంటల వాహన సేవలు మొదలైన కార్యక్రమాలు అమలు చేస్తున్నట్టు జి.హెచ్.ఎం.సి తెలిపింది.

(డెస్క్)

**తుంగభద్ర**

కర్ణాటక లో తుంగభద్ర డ్యామ్ 19వ గేటు కొట్టుకుపోవడంతో ఆ గేట్ నుంచి 40వేల క్యూ సెక్కుల నీరు వృథాగా పోతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే నదిలో

లక్ష క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తోందని , కర్నూలు - మహబూబ్నగర్ జిల్లాల్లోని నదీ పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

**(DESK)**

**నాగార్జున సాగర్**

నాగార్జున సాగర్ కు వరద నీటి ప్రవాహం లక్ష 2వేల క్యూసెక్కుల తగ్గడంతో కేవలం ఎనిమిది గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.నిన్నరాత్రి వరకు 26క్రస్ట్ గేట్ల ద్వారా నీరు విడుదల చేశారు. పర్యాటకుల కోసం అధికారులు నల్లగొండ ఆర్టీసీ డిపో నుంచి సాగర్ కు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు.

**(PTC)**

**భట్టి – తిరుమల**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ ఉదయం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సుప్రభాత సేవలో ఆయన పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు.

(డెస్క్)

**రైల్వే ప్రాజెక్టులు**

దక్షిణ మధ్య రైల్వే జోన్ లోని తెలంగాణ ప్రాంతంలో ఆరు రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం 26 ,000 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని రైల్వే అధికారులు అంచనాలు సిద్ధంచేశారు. కొత్త ప్రాజెక్టులలో భాగంగా భద్రాచలం ఒడిశా లోని మల్కాన్గిరి రైల్వేస్టేషన్ల మధ్య నూతన రైల్వే మార్గం నిర్మిస్తారు. ఈ రైలు మార్గం దూరం 170 కిలోమీటర్లు గా ఉంటుంది. అందులో 85.55 కిలోమీటర్లు ఆంధ్రప్రదేశ్ లో, 20 కిలోమీటర్ల వరకు తెలంగాణా లో ఉంటుంది. మిగతాది ఒడిశా పరిధిలో ఉంటుంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం 7 వేల 383 కోట్ల రూపాయల వ్యయాన్ని అంచనా వేశారు. వచ్చే రెండు నెలల్లో ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభమవు తాయని కేంద్ర రైల్వేమంత్రి అశ్వినివైష్ణవ్ తెలిపారు. డోర్నకల్-గద్వాల మధ్య 296 కిలోమీటర్లు , డోర్నకల్-మిర్యాలగూడ మధ్య 105 కిలో మీటర్లు , ఉందానగర్-జగ్గయ్యపేట మధ్య 228 కిలో మీటర్లు , రామగుండం-మణుగూరు ప్రాంతాలను కలుపుతూ 207 కిలోమీటర్లు, నాగులపల్లి- నిజామాబాద్- ఆదిలాబాద్ ప్రాంతాలను కలుపుతూ 316 కిలోమీటర్ల మేర నూతన రైలు మార్గాలు కూడా త్వరలో ప్రారంభం అవుతాయని అధికారులు చెప్పారు.

**(DESK)**